క్లుప్తంగా

అరెస్టు అప్రజాస్వామికం


మాట్లాడుతున్న సత్యరాజ్‌వర్మ

రామడుగు: రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అనుమతి తీసుకొని పాదయాత్ర చేస్తున్న వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను పోలీసులు అరెస్టు చేయడాన్ని చొప్పదండి నియోజక వర్గ వైఎస్సార్‌టీపీ ఇన్‌చార్జి తడగొండ సత్యరాజ్‌వర్మ ఖండించారు. అరెస్టు అప్రజాస్వామికమని, వెదిర గ్రామ వివేకానంద చౌరస్తా వద్ద శనివారం మాట్లాడారు. ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నిస్తున్నందుకు అరెస్టు చేస్తున్నారని, ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. సమావేశంలో నాయకులు రవిశాస్త్రి, చంద్రయ్య, శంకర్, నాగరాజు, రాము, మల్లయ్య, లచ్చన్న, మల్లయ్య పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి


మాట్లాడుతున్న వెంకటస్వామి

శంకరపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయాలని లేదంటే పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి మిలిటెంట్ పోరాటాలు చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి అన్నారు. కేశవపట్నంలో ఆదివారం మాట్లాడారు. కరీంనగర్‌లో 23న నిర్వహించే ముఖ్యకార్యకర్తల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పాల్గొంటారని పేర్కొన్నారు. మండల కార్యదర్శి సమ్మయ్య, సదానందం, రవి, సాయిలు, పాల్గొన్నారు.

భారం తప్పేదెలా..?

- పంచాయతీల్లో బోరుబావుల ద్వారా నీటి సరఫరా
- ప్రతినెలా లక్షల్లో కరెంట్ బిల్లులు
- అస్తవ్యస్తంగా మిషన్ భగీరథ పైప్‌లైన్లు, యథావిధిగా బోరుబావుల వినియోగం
- తాగునీటి నిర్వహణకే సగానికిపైగా నిధులు సరిపోతున్నాయని సర్పంచుల గగ్గోలు

హుజూరాబాద్‌రూరల్: భగీరథ పథకం వచ్చినా పంచాయతీలకు విద్యుత్ బిల్లుల భారం తప్పడం లేదు. ప్రభుత్వం నుంచి విడుదలయ్యే నిధుల్లో సుమారు సగం నిధులు నీటి చెల్లింపునకే సరిపోతున్నాయి. ఇంటింటికీ శుద్ధజలం సరఫరా చేయడానికి మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఇచ్చి కోట్లాది రూపాయలతో నిర్మించిన గ్రిడ్ ద్వారా తాగునీరు అందిస్తున్నారు. అయితే సరఫరాలో అంతరాయం కారణంగా గ్రామ పంచాయతీలు యథావిధిగా స్థానిక బోరుబావులపైనే ఆధారపడుతున్నాయి. హుజూరాబాద్ మండలంలో 19 గ్రామ పంచాయతీలతోపాటు అనుబంధ గ్రామాలను కలుపుకొని 23 జీపీలున్నాయి. ఆయా పంచాయతీలు నెలకు సుమారు రూ. కోటి రూపాయల వరకు విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నాయి. అంతేకాకుండా పలు జీపీల్లో మిషన్ భగీరథ పనులు పూర్తి చేసినా సర్పంచులకు ఇప్పటివరకు బిల్లుల చెల్లింపులో అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని సర్పంచులు ఆరోపిస్తున్నారు.


పెద్దపాపయ్యపల్లి గ్రామంలో నిర్మించిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్

రెండింటి ద్వారా నీటి సరఫరా

మండలంలోని గ్రామాల్లో మిషన్ భగీరథ నీటితో పాటు బోరుబావుల ద్వారా సైతం ఇళ్లకు నీటి సరఫరా జరుగుతోంది. భగీరథతో బోరుబావుల వినియోగం తగ్గుతుందని భావించారు. భగీరథ ట్యాంకులకు గ్రిడ్‌ల ద్వారా నీరు సరఫరా జరుగుతున్నప్పటికీ నీళ్లు తక్కువగా వస్తుండటంతో గ్రామస్తుల ఒత్తిడి మేరకు నిరంతరం గ్రామ పంచాయతీ బోరుబావుల ద్వారా నీటి సరఫరా జరుగుతోంది.

అస్తవ్యస్తంగా పైప్‌లైన్ నిర్మాణం

ఆయా గ్రామాల్లో మిషన్ భగీరథ పైప్‌లైన్ నిర్మాణాలు అస్తవ్యస్తంగా వేయడంతో పలుచోట్ల లీకేజీలు తప్పడం లేదు. ప్రధాన, అంతర్గత పైప్‌లైన్ల లీకేజీతో ఆ రోజు నీరు సరఫరా కావడం లేదు. దీంతో గత్యంతరం లేక బోరుబావుల ద్వారానే నీటి సరఫరా జరుగుతోంది. మిషన్ భగీరథ పైప్‌లైన్‌ల మరమ్మతులు జీపీలకు తలనొప్పిగా మారింది. పైప్‌లైన్ల నిర్మాణంలో ప్రణాళిక లోపంతో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని గ్రామస్తులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

సర్పంచుల గగ్గోలు

గ్రామ పంచాయతీలు నెలకు కరెంట్ బిల్లుల లక్షల్లో చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడింది. రాబోయే వేసవికాలం దృష్ట్యా నీటి వినియోగం మరింత పెరగనుండటంతో బిల్లుల మోత మోగనుందని సర్పంచ్‌లు వాపోతున్నారు. ఇటు మిషన్ భగీరథ.. అటు బోరుబావులు రెండింటికి బిల్లులు చెల్లిస్తుండటంతో సర్పంచ్‌లు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు సగానికిపైగా తాగునీటి నిర్వహణకే సరిపోతున్నాయని సర్పంచులు గగ్గోలు పెడుతున్నారు.

నీళ్లు సరిపోవడం లేదు



ఉదయం రెండు గంటలు మాత్రమే మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయి. వచ్చే రెండు గంటలు సైతం ఆగుతూ వస్తున్నాయి. ఆ నీళ్లు ఏ మాత్రం సరిపోవడం లేదు. రెండు బిందెలు నిండటానికి చాలా సమయం పడుతుంది. గ్రామ పంచాయతీలకు చెందిన బోరుబావుల ద్వారా వచ్చే నీళ్లతో ఇంటి అవసరాలను తీర్చుకుంటున్నాం.

– తొగరు కొమురయ్య, కాట్రపల్లి

అధికారులు దృష్టి సారించాలి



మిషన్ భగీరథ నీళ్లు అంతంత మాత్రంగానే వస్తున్నాయి. పైప్‌లైన్ లీకేజీతో ఆ రోజు నీళ్లు రావడం గగనమే. గ్రామ పంచాయతీలకు ఉన్న బోరుబావుల ద్వారానే నీళ్లు వస్తున్నాయి. స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీళ్లు ఇరవైనాలుగు గంటల పాటు వచ్చేలా అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నాం.

– బండ రాధ, రంగాపూర్

బోరుబావుల ద్వారా సరఫరా



గ్రామానికి మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదు. రోజూ బోరుబావుల ద్వారానే ప్రతీ ఇంటికి నీటి సరఫరా జరుగుతోంది. ప్రతినెలా రూ. లక్షన్నరకుపైగానే కరెంట్ బిల్లులు వస్తున్నాయి. గ్రామానికి వచ్చే నిధులు సగానికిపైగా కరెంట్ బిల్లులకే చెల్లిస్తున్నాం.

– నేర్లే మహేందర్‌గౌడ్, సర్పంచ్, చెల్పూర్

రెండు రోజులు నీటి సరాఫరా బంద్

శంకరపట్నం: మిషన్ భగీరథ ప్రధాన నీటి శుద్ధీకరణ కేంద్రంలో ఈ నెల 21, 22వ తేదీల్లో మరమ్మతులు చేస్తున్నందునా రెండు రోజులు నీటి సరఫరా నిలిపివేస్తున్నామని ఈఈ రామ్‌కుమార్ ప్రకటనలో తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గంలోని శంకరపట్నం, గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాలతోపాటు సైదాపూర్, చిగురుమామిడి మండలాల్లోని ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం

మానకొండూర్: తిమ్మాపూర్ మండలం నల్లగొండ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు పారునంది జలపతి తెలిపారు. అధ్యక్షుడిగా సంపత్, ప్రధాన కార్యదర్శిగా మహేశ్‌తో పాటు ఇతరులను ని నియమించామని పేర్కొన్నారు.

పద్మశాలి గ్రామ కమిటీ


కమిటీ సభ్యులను సన్మానిస్తున్న పద్మశాలీలు

చిగురుమామిడి: మండలంలోని ఉల్లంపల్లి గ్రామంలో పద్మశాలీ సంక్షేమ సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఆదివారం కులబాంధవులు ప్రత్యేక సమావేశంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బల్లు శేఖర్, ఉపాధ్యక్షుడిగా కొండ కాశీవిశ్వనాథం, కార్యదర్శిగా వంగ శ్రీహరి, కోశాధికారిగా బల్లు సుధాకర్, గౌరవాధ్యక్షుడిగా బల్లు మల్లేశం ఎన్నికయ్యారని పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు వంగర మల్లేశం తెలిపారు. ఐదుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నామని చెప్పారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి మచ్చికట్ల కనుకయ్య, కోశాధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


గంగాధర: శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్


మానకొండూర్: నివాళి అర్పిస్తున్న రాంచంద్రం

ఛత్రపతి శివాజీకి నివాళి

మానకొండూర్: బీజేపీ రాజకీయ లబ్ధికోసమే ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను వాడుకుంటుందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ నిషాని రాంచంద్రం ఆరోపించారు. మండల కేంద్రంలో శివాజీ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుకోసం బీఎస్పీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బాలకిషన్, మండల అధ్యక్షుడు కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: కేశవపట్నంలో శివాజీ, ఆదర్శ యూత్ సభ్యులు శివాజీ చిత్రపటం, విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తాడికల్ నుంచి కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి ఆలయం వరకు బైక్‌ర్యాలీ నిర్వహించారు.

గంగాధర: మండలంలోని మధురానగర్ చౌరస్తాలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. గట్టుభూత్కూర్‌లో శివాజీ జయంతిలో సర్పంచ్ విజయేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కంకణాల రాజగోపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వీణవంక: మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్: పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద బీఎస్పీ ఆధ్వర్యంలో శివాజీ జయంతి నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి సమ్మయ్య మాట్లాడుతూ... మహారాష్ట్ర కేంద్రంగా శివాజీ ఎన్నో ఉద్యమాలు చేశారని, కొంతమంది శివాజీ చరిత్రను వక్రీకరించారని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

హుజూరాబాద్‌రూరల్: కందుగులలో ఆరె కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం అధ్యక్షుడు రవి, ఉపాధ్యక్షుడు బాపురావు,ప్రధాన కార్యదర్శి రమేష్, సహాయకార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి సాంబయ్య, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలో శివాజీ జయంతి ఘనంగా నిర్వహించారు. జిల్లా ఆరెకుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామారావు మాట్లాడుతూ భారత సంస్కృతి సంప్రదాయాలను కాపాడిన రాజు అని కొనియాడారు. అన్ని కులమతాలను సమానంగా గౌరవించిన మహనీయుడన్నారు.

సైదాపూర్: శివాజీ యూత్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర్లపల్లి నుంచి సైదాపూర్, గర్రెపల్లి, ఆరెపల్లి గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ ఆధ్వర్యంలోనూ నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, శివాజీ యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు అఖిల్, సభ్యులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండల కేంద్రంలో ఆరె కుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. ఎస్సై తిరుపతి, జిల్లా అధ్యక్షుడు రామారావు హాజరై మాట్లాడారు. శివాజీని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకుసాగాలన్నారు. ఆరె కుల యువసేన మండల అధ్యక్షుడు రాజు, జిల్లా ప్రచార కార్యదర్శి వీరన్న, కార్యవర్గ సభ్యులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


శంకరపట్నం: శివాజీ, ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో..


హుజూరాబాద్‌లో శివాజీ జయంతి వేడుకలు


కందుగుల గ్రామంలో..


సైదాపూర్: శివాజీ యూత్ ఆధ్వర్యంలో..

ఆధ్యాత్మికం

ఆలయ నిర్మాణానికి విరాళం


విరాళం స్వీకరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

జమ్మికుంట: మండలంలోని మాచనపల్లి గ్రామంలో పోచమ్మ గుడి నిర్మాణానికి దాతలు విరాళం అందజేశారని ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. గ్రామానికి చెందిన బొజ్జం సంతోష్‌రెడ్డి రూ.10,116 విరాళం ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బొజ్జం తిరుపతిరెడ్డి, కనవేన రాజమల్లు, పర్లపల్లి నాగరాజు, బొజ్జం రామ్‌రెడ్డి, బండారి వెంకటేశ్, పర్లపల్లి విజయ్, ఐలయ్య, సురేష్, సంతోష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయానికి....

చొప్పదండి: మండలంలోని మంగళపల్లి గ్రామంలో శ్రీవేంకటేశ్వర ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన వెల్మ వెంకటరెడ్డి జ్ఞాపకార్థం సతీమణి వజ్రవ్వ కుమారులు మన్‌మోహన్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం రూ. 3 లక్షల విరాళం అందించారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ ఏనుగు స్వామిరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గాండ్ల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.


చొప్పదండి: విరాళం అందిస్తున్న దాతలు

సాయిబాబా ఆలయానికి....

చొప్పదండిలో నిర్మిస్తున్న సా యిబాబా ఆలయ నిర్మాణానికి పట్టణానికి చెందిన గుర్రం శంభులింగారెడ్డి అరుణ దంపతులు ఆదివారం రూ. 51,116 చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డికి విరాళంగా అందజేశారు. మార్చి 9న విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించనున్నామని ని ర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు స భ్యులు దండె లింగయ్య, దూస రాము, కొల్లూరి ఆనందం, కట్కం మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్

రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన


శంకరపట్నం: మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి

శంకరపట్నం: రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన కొనసాగుతోందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్‌రెడ్డి ఆరోపించారు. మండలంలోని తాడికల్, కాచాపూర్ గ్రామాల్లో ఆదివారం బీజేపీ స్ట్రీట్‌కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. వ్యవసాయానికి 24గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నామని చెప్పుకునే ప్రభుత్వం ఏడు గంటలు కరెంట్ ఇవ్వడం లేదని, దళిత బంధు పేరిట మోసం చేశారని, నిరుద్యోగ భృతి ఇవ్వడంలేదని మండిపడ్డారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు అనిల్, జిల్లా అధికార ప్రతినిధి సమ్మిరెడ్డి, జైపాల్, నరేందర్, రాజిరెడ్డి, సతీష్, రాజేందర్, అనిల్, రవి, వీరార్జున్, రమేశ్, సాగర్, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


రామడుగు: మాట్లాడుతున్న భాస్కరాచారి

సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదు

రామడుగు: మండలంలోని రంగసాయిపల్లి గ్రామంలో నాయకులు స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కరాచారి హాజరై మాట్లాడారు. గ్రామాలలో అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఆరోపణలు చేస్తుందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదన్నారు. సమావేశంలో నాయకులు జిన్నారం విద్యాసాగర్, కట్ట రవీందర్, పొన్నం శ్రీనివాస్‌గౌడ్, పోచంపల్లి నరేష్, శ్రీనివాసాచారి, శేఖర్ పలువురు పాల్గొన్నారు.

గన్నేరువరం రెడ్డి సంఘం అధ్యక్షుడిగా కొండల్‌రెడ్డి


ప్రమాణస్వీకారం చేస్తున్న రెడ్డి సంఘం సభ్యులు

గన్నేరువరం: గన్నేరువరం రెడ్డి సంఘం అధ్యక్షుడిగా కాంతాల కొండల్‌రెడ్డి నియామకం కాగా ఆదివారం మండల కేంద్రంలో కార్యవర్గసభ్యులతో కలిసి బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు నరహరి జగ్గారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా కిషన్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడిగా అంజిరెడ్డి, సురేందర్‌రెడ్డి, లింగారెడ్డి, కార్యదర్శిగా నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాంరెడ్డి, మల్లారెడ్డి, కోశాధికారిగా మధుకర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా ఎల్లారెడ్డి, సందీప్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా రాజిరెడ్డి, కార్యవర్గసభ్యులుగా బాల్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, అంజిరెడ్డి, రమేష్‌రెడ్డి, మల్లారెడ్డి, సురేందర్‌రెడ్డి, నిషాంత్‌రెడ్డి ఎన్నికయ్యారు. రెడ్డి సంఘం సంక్షేమానికి తమవంతు కృషి చేస్తామని అధ్యక్షుడితో పాటు కార్యవర్గ సభ్యులు తెలిపారు.

25న వ్యాసరచన పోటీలు

వీణవంక: మండలంలోని ఘన్ముక్కుల మోడల్ స్కూల్‌ల్లో ఈ నెల 25న వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నట్లు బ్రైట్ లైఫ్ ఆన్‌జీవో కోఆర్డినేటర్ తాళ్లపల్లి కుమారస్వామి ప్రకటనలో తెలిపారు. 'సమాజానికి విద్య ఆవశ్యకత, ప్రాముఖ్యత'అనే అంశంపై పోటీలు ఉంటాయని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 7702348954 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

నేషనల్ అవార్డుకు ఎంపిక



గంగాధర: మండలంలోని మల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మియాపురం శ్రీనివాస్‌ను విస్డమ్ చారిటబుల్ ట్రస్టు హైదరాబాద్, 2023 సంవత్సరానికి ఇండియన్ ఐకాన్ నేషనల్ అవార్డుకు ఎంపిక చేసింది. వృత్తితోపాటు కవి, రచయిత, చిత్రకారుడిగా, సామాజిక సేవా రంగాల్లో చేస్తున్న కృషిని గుర్తించి ఎంపిక చేయగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సోమవారం అవార్డు అందుకోనున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

జమ్మికుంట: క్రీడలతో మానసికోల్లాసం, శారీరక ధృఢత్వానికి దోహదపడగాయని జమ్మికుంట టౌన్ సీఐ రామచందర్‌రావు అన్నారు. మండలంలోని కోరపల్లి గ్రామంలో పల్లె బక్కస్వామిగౌడ్ జ్ఞాపకార్థం పల్లె విజయలక్ష్మి, లవకుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో వారం రోజులుగా గ్రామస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీల ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా సీఐ హాజరై మాట్లాడారు గ్రామీణ క్రీడాకారుల్లో నైపుణ్యం వెలికితీసేందుకు క్రీడలు దోహదపడుతాయని, విద్యార్థుల్లో ఆసక్తిని గుర్తించి ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని సూచించారు. అనంతరం విజేతలకు పదివేల రూపాయల చెక్కును బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు పల్లె లవకుమార్‌గౌడ్, రంజిత్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


విజేతలకు చెక్కు ఇస్తున్న సీఐ రామచందర్‌రావు, నిర్వాహకులు

ఈజీఎస్ కూలీల కోసం ఫిర్యాదుల బాక్స్

చిగురుమామిడి: మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలోని వేపచెట్టుకు ఈజీఎస్ కూలీల కోసం అట్టతో తయారు చేసిన ఫిర్యాదుల బాక్స్‌ను జీపీ కార్యదర్శి ఏర్పాటు చేశారు. చేసిన పనులకు కూలీ రాకున్నా, పనులు కల్పించకపోయినా బాక్స్‌లో ఫిర్యాదులు వేయాలని సర్పంచ్ సన్నీళ్ల వెంకటేశం తెలిపారు. మండలంలోని మిగతా గ్రామాల్లో ఇలాంటి సౌకర్యాలు ఏవీ కానరాకపోవడం, రెండు నెలల క్రితం బాక్స్ ఏర్పాటు చేసినప్పటికీ ఒక్క ఫిర్యాదు రాకపోవడం విశేషం.



గొల్లె వినోద్ మృతిపై విచారణ

రామడుగు: మండలంలోని గుండి గ్రామంలో గొల్లె వినోద్‌ను తమ్ముడు గొల్లె హరీశ్ గొడ్డలితో నరికి చంపిన ఘటనపై రామడుగు ఎస్సై అంజయ్య ఆదివారం విచారణ జరిపారు. హత్య జరగడానికి గల కారణాలు ఇతర విషయాలను కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తుల నుంచి తెలుసుకున్నారు.

ఐదువేల ఆర్థికసాయం

వినోద్ మృతిపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని ఆధార్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కంసాల శ్రీనివాస్, కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ కోరారు. ఆదివారం వినోద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఐదువేల ఆర్థికసాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మడ్డి శ్యాంసుందర్‌గౌడ్, నాయకులు దుర్గం కనకయ్య, సత్యనారాయణ, బండారి అంజి, పారనంది కొంరయ్య, మనోజ్ పలువురు పాల్గొన్నారు.


చెక్కు అందిస్తున్న శ్రీనివాస్, తదితరులు